ఈనాడు
చిత్తూరు
మంగళవారం 15 ఆగస్టు 2017 20 పేజీలు



వాన వెల్లువ

తిరుమలలో సోమవారం వర్షం కురిసింది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో గంటపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి శ్రీవారి ఆలయం ఎదుట చెరువును తలపించింది. తిరుమలలో కిలోమీటర్ల కొద్దీ వరుసల్లో వేచి ఉన్న వేలాది మంది యాత్రికులు తడిచిముద్దయ్యారు.

10లో

చిన్ని కృష్ణుని సందడి

జిల్లాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



తిరంగ... తిరుపతి మురవంగ

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న



సోమవారం రాత్రి దేదీప్యమానంగా వెలుగులీనుతున్న తారకరామ మైదానం


తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలకు తిరుపతి తారకరామ మైదానం సిద్ధమైంది. వేడుకలకు తిరునగరం సర్వాంగ సుందరంగా తయారైంది. సోమవారం ఉదయం నిర్వహించిన మాక్‌డ్రిల్ ప్రధాన వేడుకలను తలపించాయి. పోలీసుల బైక్ విన్యాసాలు, వివిధ కళాబృందాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోలీసు, ఎన్‌సీసీ, స్కౌట్, మాజీ సైనికులు, సైనిక్ స్కూలు, సంక్షేమ వసతి గృహం విద్యార్థినులు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు నిర్వహించిన కవాతు ఆహూతులను కట్టిపడేసింది. జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని జేసీ గిరీష, జేసీ-2 చంద్రమౌళి, సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కీర్తిలకు బాధ్యతలు అప్పగించారు.

మైదానంలో జిల్లా యంత్రాంగం

ఎస్వీయూ తారకరామ స్టేడియంలో జిల్లా యంత్రాంగం తిష్ఠ వేసింది.

జేసీ-2 చంద్రమౌళి పర్యవేక్షణలో ఉద్యోగులు కేటాయించిన విధుల్లో నిమగ్నమయ్యారు. తిరుపతి సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్ పరిశీలనలో గదుల కేటాయింపు, అతిథులకు ప్రొటోకాల్ విధులను

... మిగతా 7లో



విజయవాడ కళాకారుల నృత్యం


అచ్చెరువొందేలా అభివృద్ధి

- రాష్ట్రానికి తలమానికంగా తీర్చిదిద్దుతాం
- డిసెంబరు నాటికి 6354 ఇళ్లు పూర్తి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు
- తిరుపతిలో పలు ప్రారంభోత్సవాలు

ఈనాడు-తిరుపతి

తిరుపతిని ఆదర్శవంతమైన నగరంగా, ఇక్కడికి వచ్చే సందర్శకులు ఆశ్చర్యపడేలా తీర్చిదిద్దడమే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఇప్పటికే తిరుపతిని ఆకర్షణీయమైన నగరంగా ఎంపిక చేశారని, రానున్న రోజుల్లో భూగర్భ డ్రైనేజీ, మురుగునీటి కాలువ వ్యవస్థ పనులను పూర్తి చేసి సుందరంగా మారుస్తామని వెల్లడించారు. సోమవారం తిరుపతి శివారులోని అవిలాలలోని ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం సభలో మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన నగరంగా తిరుపతిని మారుస్తామని వెల్లడించారు. 'తిరుమలలో పరిశుభ్రత ఉంటుంది. తిరుపతికి వస్తే కూడా అదే అభిప్రాయం వ్యక్తమయ్యేలా

... మిగతా 7లో



అవిలాల సమీపంలో గృహసముదాయాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తదితరులు


కొబ్బరి మట్టలతో స్వాగత ద్వారం వద్ద అలంకరణ


పరేడ్‌ను తిలకించేందుకు వచ్చిన జనం


విజయవాడ కళాకారుల నృత్యం


వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగాసనాలు


మైదానంలో టార్పాలిన్లు కప్పుతున్న కూలీలు


ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జేసీ గిరీషా, ఏజేసీ చంద్రమౌళి

సాహసవీరా... సాగిపో సోదరా...

ఏడుకొండల చెంత..
ఏడు పదుల వేడుక

- ఆఖరిక్షణం వరకూ కొనసాగిన పనులు
- అహోరాత్రులు శ్రమించిన యంత్రాంగం



మైదానంలో ద్విచక్ర వాహనాలతో విన్యాసం

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: ఏడు కొండల చెంత 71వ జెండా పండుగకు తిరునగరి సిద్ధమైంది. తిరుపతి తారక రామ మైదానంలో వర్షంతో తలెత్తిన ఆటంకాలకు అధిగమిస్తూ అధికారులు సాతంత్ర్య వేడుకలను సర్వం సిద్ధం చేశారు. ఉత్సవాలకు శకటాలు ముస్తాబయ్యాయి. సోమవారం వర్షం పడినా ఏర్పాట్లు చేశారు. జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. 25 గ్యాలరీలను రేకులతో కప్పు వేశారు. దాదాపుగా శకటాలు పూర్తిస్థాయిలో రూపుదిద్దుకున్నాయి. 12 శకటాల పంద్రాగస్టు వేడుకల్లో ప్రదర్శనగా కనువిందు చేయనున్నాయి.

ఘనంగా నిర్వహిస్తాం

వర్షం కురుస్తుంది.. అయినా వర్షంలోనే రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. సోమవారం తారకరామ క్రీడా మైదానంలో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థుల 'బ్రహ్మాండ నాయకునికి బ్రహ్మోత్సవం', రాష్ట్ర సంక్షేమ స్కూలు పశ్చిమ గోదావరి విద్యార్థులచే 'నమో నమో జననీ', శ్రీచైతన్య విద్యార్థుల 'ఈ జెండా పసిబోసి చిరునవ్వురా', సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏదేశమేగినా ఎందు కాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని' నృత్య రూపక ప్రదర్శన ఉంటుందన్నారు. ఎస్వీ వేదిక్ యూనివర్శిటీ, శ్రీపద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థుల యోగా ప్రదర్శన ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలు వరుస క్రమంలో నిర్వహించడానికి అన్ని కార్యక్రమాలను సీడీగా రూపొందించుకోవాలని డీఈవోను ఆదేశించారు. ఉదయం 7 నుంచి 8.30 గంటల వరకు సితార, గిటారు, వయోలిన్, మ్యూజిక్‌లతో దేశభక్తికి సంబంధించిన పాటలను ప్లే చేయాలని సూచించారు. పరేడ్ ప్రాంతాన్ని నో ప్లే జోన్‌గా ప్రకటించామన్నారు. శకటాలు ముందుగా మైదానంలో ప్రదర్శన తరువాత ఎన్టీఆర్ కూడలి, స్విమ్స్ ఆసుపత్రి, అలిపిరి కూడలి, కపిల తీర్థం, లీలామహల్, ఎం.ఎస్.సుబ్బలక్ష్మి కూడలి మీదుగా, రామానుజ కూడలి, శంకరంబాడి, అన్నమయ్య కూడలి మీదుగా తుడా మైదానానికి చేరుకుంటాయని తెలిపారు. కార్యక్రమంలో జేసీ గిరీషా, జేసీ-2 చంద్రమౌళి, నగరపాలక కమిషనర్ హరికిరణ్, సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కీర్తి, డీఆర్వో రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబైన రేణిగుంట విమానాశ్రయం



తిరుమల నేపథ్యం ప్రస్ఫుటించేలా తీర్చిదిద్దిన ప్రధాన వేదిక


పంపిణీకి సిద్ధం చేసిన జ్ఞాపికలు


అర్ధరాత్రి మైదానంలో పనులు చేస్తున్న కూలీలు


మోటారుసైకిల్‌పై తుపాకి గురి


జెండా ఊంచారహే హమారా


వాయిద్య కళాకారుల సందడి




మైదానంలో డీఐజీ ప్రభాకరరావు, తిరుపతి ఎస్పీ అభిషేక్ మహంతి


అర్ధరాత్రి మైదానంలో కుటుంబసభ్యులతో కలెక్టర్ ప్రద్యుమ్న, ఐఏఎస్ అధికారులు



పోలీసుల బైక్ రైడింగ్ విన్యాసాలు




సిద్ధమైన శకటాలు





న్యూస్‌టుడే, పాకాల

ఆడికృత్తిక సందర్భంగా నందగిరి సుబ్రమణ్యేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు వస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ దంపతులు, కొండపైకి కావళ్లతో వస్తున్న బాలభక్తులు

శేషునిపై స్కంధుని రాజసం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దగద్ధాయమైన స్వర్ణాభరణాలు.. ప్రత్యేక పుష్పమాలికలతో ఉభయ దేవేరీ సమేతుడైన శ్రీసుబ్రహ్మణ్యస్వామి భక్తకోటికి తన దివ్యమైన దర్శనంతో అనుగ్రహించారు. ఆడి కృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం భరణి ఉత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం యాళీ వాహనంపై ఊరేగిన స్వామి వారు.. రాత్రి శేషవాహనంపై ఊరేగారు. కార్యక్రమంలో ఆలయ ఈవో భ్రమరాంబ, ఏఈవో మోహన్, తనిఖీ అధికారి నాగభూషణం పాల్గొన్నారు.



శేష వాహనంపై శ్రీవళ్లీ, దేవసేన సమేతుడై పురవీధుల్లో ఊరేగుతున్న సుబ్రహ్మణ్యస్వామి

గుడివంకకు పోటెత్తుతున్న భక్తులు

గుడుపల్లె: మండలంలోని గుడివంకలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పుణ్య క్షేత్రంలో ఆడికృత్తిక ఉత్సవాలలో భాగం వహించడానికి భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారంనాటి ప్రత్యేక దర్శనాలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటల్లోపు సాయంత్రం 4.30 గంటల తర్వాత మాత్రమే ప్రముఖులను దర్శనాలకు అనుమతించనున్నారు. ఇప్పటికే భక్తులు పెద్దఎత్తున గుడివంకకు చేరుకున్నారు. రవాణా సమస్య తలెత్తకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది.



గుడివంకలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి



పంబవాయిద్యాల నడుమ ఆలయానికి తరలివస్తున్న భక్తులు

తిరుపతి

ఎస్వీయూలో పరిపాలన భవనం వద్ద వేడుకలు

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద మంగళవారం ఉదయం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించనున్నారు. ప్రతిఏటా వేడుకలు తారకరామ మైదానంలో జరిగేవి. ఈ ఏడాది రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు మైదానంలో నిర్వహిస్తుండటంతో వేదికను పరిపాలన భవనానికి మార్చారు. ఉదయం 7.45 గంటలకు వీసీ ఆచార్య దామోదరం జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.

ఎస్వీయూలో పాసుల వివాదం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలకు సంబంధించిన పాసుల రగడ మొదలైంది. ఎస్వీయూకు సంబంధించిన మైదానంలో రాష్ట్రస్థాయి వేడుకలు జరుగుతున్నా.. ఎస్వీయూ వర్గాలకు పాసులు ఇవ్వడం లేదంటూ ఇక్కడివారు వాపోతున్నారు. ప్రిన్సిపాళ్లు, పాలకమండలి సభ్యులు, అధికారులకు సైతం పాసులు లేకపోవడంతో నిర్వాహకులపై మండిపడుతున్నారు. తొలుత ఎస్వీయూకు ప్రాధాన్యమిచ్చాకే బయటి వారికి పాసులు అందజేస్తామని, జిల్లా అధికారులు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం వరకు కూడా పాసులు జారీ చేయకపోవడంతో ఇటు విద్యార్థులు, అటు ఎస్వీయూ ఆచార్యులు నిర్వాహకుల తీరును తప్పుబడుతున్నారు.

బాధ్యతాయుత పాలన కొనసాగించాలి

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని గోరఖ్‌పూర్ పట్టణంలో ఆక్సిజన్ అందక చిన్నారులు చనిపోవడం ఆ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారహితమైన పరిపాలనకు నిదర్శనమని..



కొవ్వొత్తుల ప్రదర్శనలో ఎస్ఎఫ్ఐ నాయకులు

ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. మాధవ కృష్ణ అన్నారు. చిన్నారుల ఆత్మకు శాంతి చేకూరాని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పరిశోధక విద్యార్థులు వసతిగృహంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు ఆక్సిజన్ అందించలేని స్థితిలో ప్రభుత్వాలు ఉండటం సిగ్గుచేటన్నారు. ఘటనకు బాధ్యత వహిస్తూ సంబంధిత మంత్రి వెంటనే రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గిరికుమార్‌రెడ్డి, అనిల్, గోకుల్, కౌశిక్, సురేంద్ర, ఉదయ్, సుధాకర్ గౌడ్, సూరి పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ సిబ్బంది నిజాయతీ

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: భక్తులు పోగొట్టుకున్న పరుసును తితిదే సెక్యూరిటీ సిబ్బంది అప్పగించిన సంఘటన సోమవారం జరిగింది. అలిపిరి ఏవీఎస్‌వో గంగరాజు తెలిపిన వివరాల మేరకు బెంగళూరుకు చెందిన మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి నడకమార్గంలో తిరుమలకు వెళ్తున్న సమయంలో పరుసును పోగొట్టుకున్నారు. గమనించిన సెక్యూరిటీ సిబ్బంది శేఖర్ గురుంగ్ దాన్ని స్వాధీనం చేసుకుని అలిపిరి చెక్‌పాయింట్‌లో అప్పగించారు. సీసీ కెమెరాల సాయంతో భక్తుడిని గుర్తించి నిజాయతీ చాటుకున్న సెక్యూరిటీ సిబ్బంది ద్వారా పరుసును అందజేశారు.

తిరుపతి

ప్రమాదం.. ఆపై ఘర్షణ

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: నగరంలోని స్థానిక సరోజినీదేవి రోడ్డు కూడలిలో సోమవారం మధ్యాహ్నం జోరువానలో ద్విచక్రవాహనం, మరో ప్రభుత్వ వాహన ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనాన్ని ప్రభుత్వ వాహనమే దూసుకొచ్చి ఢీకొట్టిందని ద్విచక్రవాహన దారుడు ఆందోళనకు దిగారు. దీంతో చేసేది లేక రెండు వాహనాలు నడిరోడ్డుపై నిలిచిపోయాయి. జోరువానలో ట్రాఫిక్ జామ్ అవడంతో రాకపోకలు సాగించే ఇతర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మంచిమాట



మార్గం, పదునైన కత్తి అంచులా నిశితమై, ఎన్నో అవరోధాలతో నిండి ఉంది. అయినా నిస్పృహ చెందకండి. లేవండి, మేల్కోండి, గమ్యాన్ని చేరేవరకు విశ్రమించకండి.

– స్వామి వివేకానంద

ముఖ్యమంత్రికి స్వాగతం

కృష్ణదేవరాయకూడలి(తిరుపతి), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి తెదేపా నాయకుడు అజయ్‌ప్రతాప్ తన అనుచరులు, కార్యకర్తలతో కలసి ఘనస్వాగతం పలికారు. అభివృద్ధిలో జిల్లాను కీలకంగా మార్చినందుకు, పారిశ్రామికంగా, విద్యాసంస్థల ఏర్పాటు పరంగా తిరుపతిని కేంద్రంగా చేసినందుకు సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




చంద్రబాబునాయుడుకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న తెదేపా నాయకుడు అజయ్‌ప్రతాప్

ఎందరో.. మరెందరో...

క్వారీ గుంతలు.. మృత్యుమార్గాలు


శ్రద్ధ చూపని అధికారగణం

జిల్లాలోని తొట్టంబేడు మండలం, దాని పరిసర ప్రాంతాల్లో ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 50 క్వారీలకు తక్కువ లేకుండా ఉన్నాయి. క్వారీల ఏర్పాటు.. తదితర అంశాలను పక్కన పెడితే.. గతంలో క్వారీలుగా ఉంటూ వచ్చి.. ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న గుంతలు అమాయకుల పాలిట మృత్యుఘంటికల్లా మారుతున్నాయి. అభం.. శుభం తెలియని అమాయకులు నీళ్ల గుంతలని అనుకుని వాటిల్లో దిగడంతోనే.. మృత్యుకౌగిలిలో బందీ అవుతున్నారు. ఇలా ప్రమాదాలు జరుగుతున్నా.. నియంత్రణ చేపట్టడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదు. ప్రస్తుతం.. ఇక్కడి క్వారీల్లో నివాసముంటున్న పలువురు మలేరియా, ఫైలేరియా, స్పీనోమెగాలీ వ్యాధులతో అవస్థలు పడుతున్నారు. కారణం.. దోమలు ఇక్కడి నీటి నిల్వలపై గుడ్లు పెట్టడమే. పరోక్షంగా ఇక్కడి క్వారీ గుంతలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మరింత కీడు కలిగిస్తున్నాయి. నిరుపయోగ గుంతల కారణంగా ప్రమాదం తప్ప.. ప్రయోజనం అన్నది లేదు. అయినా.. వాటిని పూడ్పించే దిశగా తీసుకుంటున్న చర్యలైతే నామమాత్రమే.



తొట్టంబేడు మండలం సాంబయ్యపాళెం వద్ద క్వారీ గుంతలో మునిగిపోయిన యువకుల మృతదేహాల కోసం నిరీక్షిస్తున్న కుటుంబీకులు (దాచిన చిత్రం)

తొట్టంబేడు మండలం సాంబయ్యపాళెం సమీపంలోని భారీ క్వారీ గుంత ఉంది. రెండు నెలల కిందట ఇద్దరు యువకులు దానిలో చిక్కుపోయారు. చూడటానికి చిన్నపాటి గుంతల్లా కన్పిస్తున్నా.. ఒక్కో క్వారీ గుంత లోతు 40 అడుగుల పైమాటే. దీంతో పాటు రాతి పగుళ్లు కావడం, విరిగిపోయిన రాళ్లు ఓ క్రమపద్ధతిలో ఉండకపోవడంతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దాదాపు రెండు ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న ఇక్కడి క్వారీలో నీళ్లు పైగానే ఉన్నట్లు అనిపిస్తుంది. అలాగని లోనికి వెళ్తే.. ఇక అంతే సంగతి. ఈ ఏడాది.. మే 8న శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన అబిద్ (14), గుడూరుకు చెందిన సిరాజ్ (22) ఇద్దరూ ఇక్కడ స్నానాలు చేసేందుకు వెళ్లారు. లోతు తెలియకపోవడంతో ఇద్దరూ మృత్యువు నుంచి తప్పించుకోలేకపోయారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా.. ప్రమాదాల నియంత్రణకు చేపడుతున్న చర్యలైతే నామమాత్రమే.



రెండ్రోజుల తరవాత సిరాజ్ మృతదేహాన్ని అతి కష్టం మీద బయటకు తీసుకువస్తున్న గజ ఈతగాళ్లు (దాచిన చిత్రం)

'గంగ'కు.. ముప్పు: తంగేళ్లపాళెం గ్రామానికి వెళ్లే మార్గంలో తమిళనాడుకు తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన తెలుగుగంగ ప్రధాన కాలువను ఆనుకుని క్వారీని ఏర్పాటు చేశారు. అప్పట్లో ఇక్కడ చేసే బ్లాస్టింగ్ కారణంగా తెలుగుగంగ కాలువకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని తెలిసి ఇక్కడ క్వారీని మూసివేయించారు. గుంతలను అలాగే వదలిపెట్టడం వల్ల.. ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మూడేళ్ల క్రితం.. ఇద్దరు యువకులు గల్లంతు కాగా ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఇక మూగజీవాల మృత్యువాత చెప్పనక్కర్లేదు. ఇలాగే వదలిపెట్టడం వల్ల.. రాళ్ల మధ్యలో పగుళ్లు ఏర్పడి.. తెలుగుగంగ కాలువకు ప్రమాదం జరిగే అవకాశముంది. తక్షణం ఇక్కడి గుంతను పూడ్పించే విధంగా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.



తెలుగుగంగ ప్రధాన కాలువను ఆనుకుని నిరుపయోగంగా ఉన్న క్వారీ గుంత

న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

తొట్టంబేడు మండల పరిధిలోని తంగేళ్లపాళెం, ఎగువ సాంబయ్యపాళెం, దిగువ సాంబయ్యపాళెం, పార్లపల్లి, తొట్టంబేడు, గౌడమాల, మల్లిగుంట, తికలత్తూరు, బీఎన్‌కండ్రిగ మండలంలోని భవానీశంకరాపురం సమీప ప్రాంతాల్లో క్వారీ గుంతలు ఎక్కువగా ఉన్నాయి. పేరుకు యాభై ఉన్నా.. అందులో వినియోగంలో ఉండేవి కేవలం పాతిక మాత్రమే. మిగిలిన క్వారీల వల్ల ప్రయోజనం లేకున్నా.. ప్రమాదాలు మాత్రం పొంచి ఉన్నాయి. క్వారీ ఉపయోగం లేకపోతే దానిని పూడ్చేయాలి. గుంతలుగా వదలిపెట్టకూడదు. తొట్టంబేడు మండలంలో పలు క్వారీల పరిస్థితి ఇంతే. వాటిల్లో ప్రమాదకరంగా ఉన్న వాటిని పరిశీలిస్తే..

● తంగేళ్లపాళెం గ్రామానికి వెళ్లే మార్గంలోనే మరో క్వారీ గుంత ప్రమాదకరంగా మారింది. చూసేందుకు చిన్నపాటి గుంత ఉన్నా.. ఏకంగా 40 అడుగుల లోతు తక్కువ లేకుండా ఉంటుంది. సెలవులు ఇస్తే చాలు.. చుట్టుపక్కల ప్రాంతాల్లోని బాలలు స్నానాల కోసం రావడం.. కొందరు బాలికలు బట్టలు ఉతక్కోవడానికంటూ ఇక్కడకు వచ్చి.. క్వారీ గుంత లోతు తెలియకుండా ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. దీని వల్ల ప్రయోజనమైతే లేదు. ప్రమాదాలు మాత్రం తరచూ జరుగుతుండటం గమనార్హం.

కాగితాల్లోనే.. నిబంధనలు..

క్వారీల పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో సెలవులు ఇస్తే చాలు.. అక్కడి ప్రాంతాల్లో నివాసస్థులకు కంటి మీద కునుకు ఉండదు. బయట వెళ్లిన పిల్లలు తిరిగి ఇంటికి వచ్చే వరకు ఇబ్బందులే. ఇలాంటి ప్రమాదక పరిస్థితుల్లో బతుకు జీవుడా అంటూ.. జీవనం సాగిస్తున్నారు. క్వారీలు ఉపయోగంలో లేకుండా ఉంటే విధిగా వాటిని వ్యర్థాలతో పూడ్చేయాల్సిన బాధ్యత సంబంధిత యజమానులదే. తొట్టంబేడు మండల పరిధిలో అలాంటి చర్యలు ఎక్కడా చేపట్టిన దాఖలాలు లేవు. దీంతో నీటి నిల్వలతో ఉన్న గుంతల్లో దిగి పలువురు జలసమాధి అవుతున్నారు.

ప్రమాదాల నియంత్రణకు ఇలా చేస్తే..

● పట్టణ పరిధిలో భవనాల నుంచి వచ్చే వ్యర్థాలను సువర్ణముఖి నదిలోనూ, పట్టణ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. అలా కాకుండా ఇలాంటి క్వారీ గుంతల్లో పడేసేలా చర్యలు చేపడితే.. తక్కువ వ్యవధిలోనే ఈ భారీ గుంతలన్నీ కన్పించకుండా పోయే అవకాశముంది.

● ప్రధానంగా క్వారీల గుంతల వద్ద లోతు తెలియకపోవడంతో అమాయకపు బాలలు స్నానాల కోసం వాటిల్లో దిగడం వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. అలా కాకుండా ప్రతి క్వారీ వద్ద.. బండలపైన హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయడం, ప్రధానంగా ఎంత మేరకు లోతు ఉందన్న విషయాన్ని స్పష్టంగా కన్పించే విధంగా నిరుపయోగ గుంతల వద్ద రాయడం వల్ల ప్రమాదాలు తగ్గే అవకాశముంది.

● ఇక్కడున్న నిల్వ నీటిని కొందరు రైతులు అవసరమైనప్పుడు వాడుకుంటున్నారు. అలా వాడుకునే క్వారీ గుంతల వద్దకు అన్యులెవ్వరూ వెళ్లకుండా ప్రమాద నియంత్రణ చేపట్టడం వల్ల కొంత మేర ప్రమాదాలు తగ్గించే అవకాశముంది.

● సమీప ప్రాంతాల్లో.. తరచూ ఇక్కడున్న క్వారీ గుంతలు, వాటి లోతు పరిస్థితి, తద్వారా వచ్చే ప్రమాదాలపై తల్లిదండ్రులు, పిల్లలకు అవగాహన కల్పించడం.

రహదారి వెంబడి.. ప్రమాదం: చెన్నై-శ్రీకాళహస్తి ప్రధాన రహదారిని ఆనుకుని ఓ క్వారీ గుంత నిరుపయోగంగా ఉంది. చెట్ల మధ్యన సాధారణ గుంతలా కన్పిస్తున్నా.. లోతు మాత్రం కనీసం 40 అడుగులకు పైమాటే. ప్రధాన రహదారిపై వెళ్లే వాహన చోదకులు ఇక్కడున్న నీళ్ల గుంతను చూసి కాలకృత్యాలు తీర్చుకునేందుకు దిగడం, వాహనాలు శుభ్రం చేసుకునేందుకు కొంత మేర నీళ్లల్లో దిగి.. లోతు తెలియక పోవడంతో ప్రాణాలు గాల్లో కలసిపోతున్నాయి. గతేడాది ఓ వాహన చోదకుడు ఇక్కడి క్వారీ గుంతలో చిక్కుకున్నాడు. చావు, బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ బయట పడ్డాడు. రోడ్డును ఆనుకుని ఉండటం వల్ల.. అటువైపుగా వెళ్లే మూగజీవులు తరచూ ఈ క్వారీ గుంతలో పడి.. మృత్యువాత పడుతున్నాయి.



చెన్నై-శ్రీకాళహస్తి ప్రధాన రహదారిని ఆనుకుని ప్రమాదకరంగా ఉన్న క్వారీ గుంత

హెచ్చరిక సూచికలతో కొంత ప్రయోజనం

ప్రమాదాలన్నీ నిరుపయోగ క్వారీ గుంతల కారణంగానే జరుగుతున్నాయి. అలాంటి వాటిని పూర్తిగా నియంత్రించడం అన్నది అందరి బాధ్యత. తొలుత.. నిరుపయోగంగా ఉన్న క్వారీలపై హెచ్చరిక బోర్డులు, అక్కడున్న గుంతల లోతును తెలియజేసే విధంగా ప్రమాదపు సూచికలు, గతంలో జరిగిన ప్రమాదాలు గుర్తుకు తెచ్చే విధంగా అక్కడి గోడలపై బాగా కన్పించే రంగులతో రాయించడం వల్ల ప్రమాదాలు తగ్గే అవకాశముంది. ఈ దిశగా సంబంధిత శాఖలకు ఇది వరకే సూచనలు చేశాం. ఇలా చేయడం వల్ల పూర్తిగా కాకున్నా.. కొంత మేర ప్రమాదాలను తగ్గించే అవకాశముంది.

- వెంకటకిషోర్, డీఎస్పీ, శ్రీకాళహస్తి

ముక్కంటి చెంత భక్తుల రద్దీ



రాహు, కేతు సర్పదోష నివారణ పూజల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పంచభూత లింగాల్లో వాయు లింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం ఉదయం నుంచి రాత్రి ఆలయం మూసేంత వరకు భక్తులతో కిక్కిరిసిపోయింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయంలో ఇసుకేస్తే రాలనంతగా జనం తరలివచ్చారు. ఉదయం నుంచి ఆలయంలో నిర్వహించే రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు, ఆర్జిత అభిషేకసేవలకు అనూహ్యంగా భక్తులు తరలివచ్చారు. ఆర్జిత అభిషేకాల కారణంగా కొంత మేర ఇబ్బందులు ఎదురైనా అడ్డదారి దర్శనాలు లేకుండా చేయడం వల్ల సాధారణ భక్తులకు ఇబ్బందులు తప్పాయి. రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు, ఆర్జిత అభిషేకసేవలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఉదయం నుంచి రాత్రి ఆలయం మూసేంత వరకు దాదాపు నలభై వేల మందికి పైగా భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆలయ ఈవో భ్రమరాంబ స్వామి, అమ్మవార్ల ఆలయం వద్దనే ఉంటూ భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలను చేపట్టారు.

గణనాథుడి సేవలో పూనం మాలకొండయ్య

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని సోమవారం రాత్రి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం సూపరింటెండెంట్ స్వాములు, అర్చకులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు సూపరింటెండెంట్ అందించారు. మూషికమండపంలో వేదపండితులు వారిని ఆశీర్వదించారు. ప్రాంగణంలోని వీరాంజనేయస్వామి, నవగ్రహాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న సూపరింటెండెంట్ స్వాములు

అచ్చెరువొందేలా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి) పనులకు శ్రీకారం చుట్టాం. చిత్తూరు జిల్లాకు తలమానికమైన ఈ నగరాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. నగర ప్రజలకు ప్రస్తుతం 9వేల ఇళ్లను నిర్మిస్తున్నాం. మరో 7వేల ఇళ్లు కావాల్సి ఉందని కోరుతున్నారు. వీటిని రెండేళ్లలో పూర్తి చేస్తాను. చంద్రగిరి నియోజకవర్గం నుంచి కూడా 5వేల కుటుంబాలు గృహాల కోసం అడుగుతున్నారు. వారికీ ఎన్ని కావాలంటే అన్ని మంజూరు చేస్తాం. రానున్న రోజుల్లో ఒకేచోట 50 ఎకరాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టడం వల్ల ఒకేచోట 7వేల గృహాలు అందుబాటులోకి వస్తాయి. తిరుపతిలో ఇళ్ల నిర్మాణాన్ని సంతృప్తికర స్థాయి (శ్యాట్యురేషన్ పాయింట్)కు తీసుకొస్తామ'ని ముఖ్యమంత్రి వివరించారు. ఇక్కడ ఉన్నన్ని చెరువులు మరెక్కడా లేవని ఇవి తిరుపతి సొంతమని చంద్రబాబు అన్నారు. ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తే ఇంత అందంగా మారుతుందని, మరే ప్రాంతం తిరుపతికి సాటిరాదని పేర్కొన్నారు. రేణిగుంట విమానాశ్రయం పక్కనే హార్డ్‌వేర్ పార్కును ఏర్పాటు చేశామని, వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్న మ్యూజియాన్ని తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఇక్కడ అందమైన వాతావరణాన్ని చూసి ప్రతి ఒక్కరూ మనస్సు ప్రశాంతత కోసం రెండు రోజులు ఉండేందుకు ఇష్టపడాలని పేర్కొన్నారు. తిరుపతికి వచ్చే ప్రతి ఒక్కరూ మనకు అతిథులని వారిని మన మంచితనంతో గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతిని నెంబర్ 1 స్థానంలో నిలబెడతామని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాకు నగరాన్ని తలమానికంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

ఏడు కాలనీలకు సప్తగిరుల పేర్లు....

ఇక్కడ ఉన్న ఏడు కాలనీల్లో మొత్తం 9216 ఇళ్లను మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. పూర్తి చేసినవి కాకుండా ఇంకా 6354 పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి నెలా కూడా ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని మిగిలిన వాటిని డిసెంబరు నాటికి పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. ఇక్కడ నిర్మించే ఇళ్లు రహదారికి ఆనుకుని ఉండటంతో భవిష్యత్తులో మరో ఇల్లు కొనుగోలు చేసుకున్నట్లయితే వీటిని విక్రయిస్తే ఎక్కువ వస్తుందని అన్నారు. ఏడు కాలనీల్లో రెండు ఇప్పటికే పూర్తయ్యాయని మిగిలినవి సెప్టెంబరు నాటికి రెండు, అక్టోబరులో ఒకటి, నవంబరులో ఒకటి, డిసెంబరులో ఒకటి పూర్తి చేస్తామన్నారు. ఇక్కడ ఏడు కాలనీలు నిర్మిస్తున్నందున వీటికి ఏడుకొండల పేర్లను నామకరణం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు కొత్తగా ప్రారంభించిన దానికి 'వేంకటాద్రి'గా నామకరణం చేశారు. అదేవిధంగా పక్కన ఉన్న మరో కాలనీకి గరుడాద్రిగా నిర్ణయించారు. మిగిలిన వాటికి కూడా ఏడుకొండల్లో ఒక్కోకొండ పేరును పెడతామన్నారు. డిసెంబరు నాటికి కాలనీల నిర్మాణం పూర్తి చేసే బాధ్యత తనదని వెల్లడించారు.

నీటి సమస్యను తీరుస్తాం....

చిత్తూరు జిల్లాలో నీటి సమస్య ఉందని అందుకే పలు ప్రాజెక్టులను చేపట్టినట్లు పేర్కొన్నారు. హంద్రీనీవాను ఈ ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పారు. తద్వారా చిత్తూరు, కుప్పం ప్రాంతాలకు నీటిని అందిస్తామని తెలిపారు. పశ్చిమతాలూకాలకు ఇబ్బంది లేకుండా చేస్తామని చెప్పారు. మరోవైపు గాలేరు నగరి కడప వరకూ పూర్తయిందని రానున్న రోజుల్లో బాలాజీ రిజర్వాయర్, అర్ణియార్‌కు నీటిని అందిస్తామని పేర్కొన్నారు. సోమశిల స్వర్ణముఖిలను పూర్తి చేయడం ద్వారా నీటి సమస్యలేకుండా చేస్తామని స్పష్టం చేశారు.

వేంకటేశ్వరస్వామిని దుర్వినియోగం చేయలేదు....

తాను సీఎంగా ఎప్పుడూ వేంకటేశ్వరస్వామిని దుర్వినియోగం చేయలేదన్నారు. అలిపిరి వద్ద నాడు జరిగిన బాంబు దాడిలో ఆయనే తనను కాపాడారని అన్నారు. తన ఇంటిపై నుంచి చూస్తే శ్రీవారి నామాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. ఆయన అంటే తనకు అపారమైన భక్తని స్పష్టం చేశారు.

10 కిలోల బంగారం కాజేశారు!

- మా సొత్తు మాకు ఇప్పించండి
- అధికారపార్టీ నేత వల్లే కేసు పక్కదారి
- రోడ్డున పడ్డ బాధితులు

ఈనాడు, తిరుపతి: ఒకటి కాదు.. రెండు కాదు.. వారు పోగొట్టుకుంది... ఏకంగా 10 కిలోల బంగారం.. సుమారు రూ.3 కోట్ల విలువ. జూదంలోనో.. పందేంలోనో అనుకున్నారా..? కాదండీ... ప్రాణప్రదంగా నమ్మిన వ్యక్తుల చేతుల్లోనే వారు మోసపోయారు. బంగారం దాచమని ఇస్తే.. మొత్తం కాజేసి తమను రోడ్డు పాలు చేశారంటూ బాధితులు వాపోతున్నారు. అతడికి రాజకీయ అండదండలు, అధికారపార్టీ పరిచయాలు ఉండటంతో కేసు అనేక మలుపులు తిరుగుతోంది. తాజాగా ఈ 10 కేజీల బంగారం కేసు సీఐడీ చేతుల్లోకి వెళ్లింది. బాధితుల ఆవేదన వారి మాటల్లోనే...

"మాది తిరుపతి చిన్నబజారు వీధి. మా పేర్లు వెంకటలక్ష్మి, సుబ్రమణ్యం. గతంలో బంగారు దుకాణం నిర్వహించేవాళ్లం. 2015 చివర్లో దుకాణాన్ని విస్తరిద్దామనే ఆలోచనతో బంధువు అయిన ఎన్.రఘుపతి అనే వ్యక్తి వద్ద కొద్దిమొత్తం డబ్బును అప్పుగా తీసుకొన్నాం. మరికొంత బ్యాంకు నుంచి రుణం తీసుకొని మొత్తం సొమ్ము రూ.3కోట్లతో 10 కేజీల బంగారం కొనుగోలు చేశాం. దీన్ని దుకాణంలో పెట్టి అమ్ముకోవాలనేది ఆలోచన. అయితే దుకాణ నిర్మాణం పూర్తయ్యాక రఘుపతి వద్ద పెట్టిన బంగారం ఇవ్వాలనరి అడిగితే ఆయన అడ్డం తిరిగాడు. మీరు నాకేమీ బంగారం ఇవ్వలేదని బుకాయించాడు. మేం చేసేది లేక రఘుపతితో పాటు.. అతడికి సహకరించిన మరో మహిళపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. పోలీసుల విచారణలో రఘుపతి తన స్నేహితుడైన తంగవేలుకు బంగారం ఇచ్చి షణ్ముగం అనే వ్యక్తికి అమ్మించినట్లు తేలింది. దీంతో ఛార్జిషీటులో తంగవేలు, షణ్ముగంలను చేర్చారు.

కేసు రాజకీయ స్వాధీనం..

ఛార్జిషీటు తయారు చేసి నిందితుల్ని అరెస్టు చేసి... వారు పోగొట్టుకున్న సొత్తును పోలీసులు స్వాధీనం చేసి ఉంటే పెద్ద విషయం అయ్యేది కాదు. ఇక్కడే కేసు రాజకీయ మలుపు తిరిగింది. రఘుపతి గతంలో తిరుపతి మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. అతడికి రాజకీయ పరపతి ఉండటంతో అధికార పార్టీకి చెందిన నగరస్థాయి నేత కేసులో తలదూర్చాడు. పోలీసులను ప్రభావితం చేశాడు. నిందితుల్ని అరెస్టు చేశాక.. సొత్తు స్వాధీనం గురించి అడుగుతుంటే ప్రతిసారి ఈ నగరస్థాయి నాయకుడు అడ్డుపడి... దాన్ని వారికి కాకుండా చేస్తున్నారు. ఇటీవల డీజీపీని కలిశాక.. కేసులోని నిందితుల్ని అరెస్టు చేశారు. సొత్తు గురించి అడుగుతుంటే మాత్రం పోలీసులు పట్టించుకోవడం లేదు. పోలీసులను బతిమాలితే.. ఈ కేసులో రాజకీయ నాయకులు, రాష్ట్ర స్థాయి వ్యక్తులు ఉన్నారని చెబుతున్నారు. బంగారాన్ని కొన్న షణ్ముగం దాన్ని తిరిగి ఇచ్చేస్తానని చెబుతున్నా... పోలీసులు స్వాధీనం చేసుకోవడం లేదు. ఇదేమంటే రాజకీయ కారణాలు ఉన్నాయంటున్నారు. 10 రోజులు జైలులో ఉండి నిందితులు వచ్చేశారు. 10 కేజీల బంగారం కాజేశారు. మాకు ఉన్నదంతా అమ్ముకొని ఇప్పుడు బజారున పడ్డాం. మాకు రాజకీయ ప్రాబల్యం లేకుండా పోలీసులు న్యాయం చేయాలి".

ఇటీవల కదలిక

తాజాగా ఈ కేసును 10 రోజుల క్రితం సీఐడీకి బదిలీ చేశారు. అయితే పూర్తిస్థాయి కేసు నివేదికలు స్థానిక పోలీసులు ఇవ్వలేదని.. దీంతో సీఐడీ పోలీసులు సైతం కేసును ముందుకు తీసుకెళ్లలేకపోతున్నట్లు తెలిసింది. దీనిలోనూ రాజకీయ కారణాలు ఉన్నాయా? లేక తీరిక లేక పోలీసులు కేసు పూర్తిస్థాయి నివేదిక ఇవ్వలేదా? అనేది తెలియాల్సి ఉంది. దీనిపై తిరుపతి తూర్పు పోలీసులను సంప్రదించినపుడు త్వరలోనే వీటిని అందిస్తామని చెప్పుకొచ్చారు.

తిరంగ... తిరుపతి మురవంగ

(మొదటి పేజీ తరువాయి) సిబ్బంది నిర్వహించారు. మైదానం సుందరీకరణలో భాగంగా ఉద్యాన శాఖ మొక్కలను ఏర్పాటు చేసింది. పారిశుద్ధ్యం మెరుగునకు నగరపాలక సంస్థ సిబ్బంది కృషి చేస్తోంది. తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి నేతృత్వంలో పోలీస్ భద్రత కట్టుదిట్టం చేశారు. పౌరసరఫరాల శాఖ విధుల్లో నిమగ్నమైన అధికారులకు భోజన వసతిని కల్పించింది.

పాస్‌ల పంపిణీలో గందరగోళం

వేడుకలకు సంబంధించి పాస్‌ల పంపిణీలో గందరగోళం నెలకొంది. పంపిణీ బాధ్యతలు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి భాస్కర్‌శర్మకు అప్పగించారు. మొత్తం 5,580 సీట్లకు కేటాయించారు. వీఐపీలకు కేటాయించిన 2160 కాకుండా అదనంగా మూడు వందల పాసులు జారీ చేసినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. వేడుక ప్రారంభ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రస్తుతం ఉన్న గ్యాలరీల్లో అదనపు కుర్చీలు వేయాలని మాన్ సంస్థ ప్రతినిధులకు సూచనలు చేశారు. పాస్‌లు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

టార్పాలిన్ పట్టలతో రక్షణ

పంద్రాగస్టు వేడుకల పనులకు వర్షంతో ఆటంకం ఏర్పడింది. వారం రోజులుగా మైదానం అభివృద్ధి పనులను ఆర్‌అండ్‌బీ శాఖ చేస్తోంది. సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో మైదానం తడిచి ముద్దయింది. ఈ క్రమంలో మైదానంలో టార్పాలిన్ పట్టలు కప్పారు. కొంతమేర నీరు కిందకు దిగకుండా నిలువరించగలిగారు. బీటీ రోడ్డు కారణంగా కవాతుకు ఎటువంటి ఆటంకం ఉండబోదని అధికారులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల, బైక్ విన్యాసాలకు బురదతో ఇబ్బంది కలిగే అవకాశాలు ఉన్నట్లు వివరించారు. మైదానంలో అక్కడక్కడ సుద్దపొడి చల్లి ఎక్కువ శాతం బురదకాకుండా చర్యలు చేపట్టారు.

రేకులతో గ్యాలరీకి రక్షణ

మైదానంలో కురిసిన వర్షానికి గ్యాలరీల్లో నీరు కారడంతో పూర్తిస్థాయిలో వీఐపీలకు కేటాయించిన సోఫాలు, సీట్లు తడిచిపోయాయి. జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఆదేశాల మేరకు 25 గ్యాలరీలను రేకులతో కప్పు వేశారు. వేడుకలకు ముందు రోజు కావడంతో ఏర్పాట్లను పూర్తి చేయాలనే తలంపుతో కొత్త కార్పెట్‌లను గ్యాలరీల్లో ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం కురిసిన వర్షానికి అవి తడిచాయి. ప్రధాన వేదికతో పాటు గ్యాలరీల అలంకరణ పనులు సోమవారం సాయంత్రం నుంచి ప్రారంభించారు.

ఆటంకాలు ఎదురైనా..

హైదరాబాద్‌కు చెందిన మాన్ ఈవెంట్స్, మేనేజ్‌మెంట్ సంస్థ ప్రతినిధులు రవి, కిషన్ పంద్రాగస్టు పనులను చక్కగా పూర్తి చేశారు. గతేడాది కర్నూలులో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లు నిర్వహించారు. తిరుపతిలో ఏర్పాట్లను కూడా ప్రభుత్వం ఈ సంస్థకే కేటాయించింది. ఆటంకాలు ఎదురైనా వేడుకల ముందురోజు మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాన వేదికతో పాటు గ్యాలరీలను ఆకర్షణీయంగా రూపొందించారు.

ఎస్‌ఆర్‌పురంలో మరిన్ని నకిలీ పాస్ పుస్తకాలు

- కొన్ని మాత్రమే విచారణతో వెలుగులోకి..
- క్షేత్రస్థాయిలో విచారణ అవసరం

చిత్తూరు

శ్రీరంగరాజపురం మండలంలో రెవెన్యూ అధికారులు చేస్తున్న అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు తయారు చేయడం, బ్యాంకుల్లో రుణాలు పొందడం, వాటాలు పంచుకోవడంలో ఇక్కడి సిబ్బంది పాత్ర తేటతెల్లమవుతోంది. ఈ మండలంలో జరుగుతున్న రెవెన్యూ అక్రమాలపై ఇటీవల 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. విచారించి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న చిత్తూరు ఆర్డీవో కోదండరామిరెడ్డిని ఆదేశించారు. దీంతో ఆర్డీవో ఇటీవల మండలంలో పర్యటించారు. 'ఈనాడు' కథనంలో ప్రస్తావించిన సర్వే నంబర్లను మాత్రమే విచారించారు. 150 వరకు నకిలీ పాసు పుస్తకాలు ఉన్నటు ఆరోపణలు వచ్చాయి. అందులో పది పుస్తకాలను ఈనాడు ఆధారాలతో సహా వెలికితీసింది. ఆర్డీవో తన విచారణలో ఈనాడు పేర్కొన్న ఆ పదింటినీ విచారించారనేది సమాచారం. మండల వ్యాప్తంగా లోతుగా విచారించి, నిజాలు బయటకు లాగితే.. మండల రెవెన్యూ కార్యాలయంలో రెండు కుర్చీలు ఖాళీ కావడం ఖాయమని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. మండలంలోని తాటిమాకుల పల్లెలో 10 పుస్తకాలు ఇప్పటికే గుర్తించారు. లోతుగా విచారిస్తే ఇక్కడ మరో 10 పుస్తకాలు బయటకు వస్తాయి. వేణుగోపాలపురం, మంగుంట గ్రామాల్లో సుమారు 20 చొప్పున, సుప్రవరాజపురంలో 5 చొప్పున.. ఇలా చాలా గ్రామాల్లో నకిలీ పుస్తకాలు చలామణిలో ఉన్నాయి. ప్రతి పుస్తకం వెనుక రెవెన్యూ అధికారుల, ఉద్యోగుల హస్తం కచ్చితంగా ఉంది. వారి ప్రమేయం లేకుండా ఆయా పుస్తకాలకు చెందిన వన్ బీ, అడంగల్‌లు ఆన్‌లైన్‌లో ఎక్కించలేరు.

విభజిత ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 'మీ ఇంటికి మీ భూమి' పేరిట కార్యక్రమం నిర్వహించింది. దీనికి రెండు రోజుల ముందు అధికారులు గ్రామాల వారీగా రైతులకు ఆన్‌లైన్ వన్‌బీలను అందజేశారు. రైతుకు ఒక కాపీ ఇవ్వడంతో పాటు మరో ప్రతిలో రైతు సంతకం పెట్టించుకుని తమ వద్దే ఉంచుకున్నారు. ఇదంతా 2014లో జరిగింది. అప్పుడు రైతుల నుంచి సంతకాలు పెట్టించుకుని తీసుకున్న ప్రతులను ప్రస్తుత ఆన్‌లైన్ రికార్డులతో సరిపోల్చాలి. ఇలా చేస్తే 90% నకిలీ పుస్తకాలు బయటపడే ఆస్కారముంది. ఇలా చేసేందుకు అధికారులు కష్టపడాల్సిన అవసరం లేదు. సులువుగా అక్రమ మార్గాలను అరికట్టవచ్చు. ఆ దిశగా పెద్దగా ప్రయత్నాలు లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.



పనులను పరిశీలిస్తున్న ఈవో పూర్ణచంద్రరావు, అర్చకులు, వేదపండితులు

మహా సంప్రోక్షణకు సర్వం సిద్ధం

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమానికి సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ ఈవో పెను మాక పూర్ణచంద్రరావు తెలిపారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా వరసిద్ధుని ఆలయానికి సంబంధించిన తూర్పు, పశ్చిమ, విమాన, వీరాంజనేయస్వామి ఆలయాలకు సంబంధించిన గోపురాలపై స్వర్ణ కలశస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి పూజలు ప్రారంభిస్తున్నట్లు ఈవో వివరించారు. మంగళవారం నుంచి గురువారం వరకు ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు తెలియజేశారు. మహా సంప్రోక్షణ, స్వర్ణ కలశ స్థాపన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకుపాత్రులు కావాలని ఈవో కోరారు.



మైదానంలో ఏర్పాట్లు

జిల్లా సచివాలయంలో జేసీ, పోలీసు మైదానంలో ఎస్పీ

జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన చిత్తూరులోని పోలీసు మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్యదిన వేడుకల్లో జిల్లా ఎస్పీ ఎస్వీ రాజశేఖర్‌బాబు జెండా ఎగురవేస్తారని జిల్లా సంయుక్త పాలనాధికారి పీఎస్ గిరీష తెలిపారు. తిరుపతిలో రాష్ట్ర స్థాయి వేడుకలు జరుగుతున్నందున జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొంటారని తెలిపారు. జిల్లా సచివాలయంలో జరిగే వేడుకల్లో తాను జెండా ఎగురవేస్తానన్నారు. పోలీసు మైదానంలో మంగళవారం నిర్వహించనున్న వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. మరోవైపున.. పోలీసు మైదానంలో కార్యక్రమ వేదికను పెద్దఎత్తున పుష్పాలతో అలంకరించారు. వేడుకలను తిలకించే వీలుగా కుర్చీలను ఏర్పాటుచేశారు. అక్కడ చక్కటి రంగవల్లులతో తీర్చిదిద్దారు.



స్వామి సన్నిధిలో శ్రీలంక విద్యాశాఖ మంత్రి ఆర్ముగం తొండమాన్, అధికారులు

సర్వేశ్వరుని సేవలో శ్రీలంక మంత్రి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీలంక విద్యా శాఖ మంత్రి ఆర్ముగం తొండమాన్ సోమవారం ముక్కంటిని దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యనాయుడు, ఈవో భ్రమరాంబ స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు.



టెట్రాప్యాక్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ డెయిరీ ఎండీ మురళీ


టెట్రాప్యాక్ యూనిట్ త్వరగా పూర్తి చేయాలి

మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ పాలడెయిరీ ప్రాంగణంలోని టెట్రాప్యాక్ యూనిట్ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పాలడెయిరీల ఎండీ మురళీ గుత్తేదారులను ఆదేశించారు. సోమవారం స్థానిక బెంగళూరు రోడ్డులోని పాలడెయిరీని ఆయన తనిఖీ చేశారు. నెల రోజులుగా చేపట్టిన పనులు ఆలస్యంగా జరుగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన పూర్తిచేసి యూనిట్‌కు సంబంధించి యంత్రాలు అమర్చాలని సీనియర్ డెయిరీ ఇంజినీరు చంద్రశేఖర్‌ను ఆదేశించారు. అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పాడిరైతులకు డిజిటల్ పేమెంట్ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. టెట్రాప్యాక్ యూనిట్ పూర్తైతే రోజుకు 80 వేల లీటర్ల పాలు అవసరమౌతాయన్నారు. స్త్రీశిశు సంక్షేమ శాఖకు సంబంధించి రాష్ట్రంలో నెలకు 32 లక్షల లీటర్లు అవసరమన్నారు. నెలకు లక్ష లీటర్ల చొప్పున అంగన్‌వాడీ కేంద్రాలకు పాలు సరఫరా చేస్తున్నామని చెప్పారు. విజయవాడకు చెందిన డిప్యూటీ డైరెక్టర్ రాందాస్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరు కృష్ణమోహన్, పాలడెయిరీ మేనేజర్ నవీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!



బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు

– గాంధీజీ

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట

బాజీ రౌత్ కథ విన్నారా?




అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం

ఆగస్టు సంచికలో

bb@ramojifoundation.org
Cell: 80085 51844

చిలిపి ప్రశ్న



నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం

ఏమిటిది?


పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

GET

GO

బొమ్మల్లో ఏముంది?


బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.

8 


1 

9 

2 

10 

3 

11 

4 


12 


5 

13 


6 

14 

7 

15 

జవాబులు: బొమ్మల్లో ఏముంది: 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn రంగు గడులు: INDEPENDENCE DAY చిలిపిప్రశ్న: కలలో కలిసినప్పుడు! ఏమిటిది: Get up and go



వర్షపు నీటి ప్రవాహం



గొడుగే దాపు



వానావానా వెల్లువాయె..
భక్తుల కష్టాలు రెట్టింపాయె!

తిరుమలలో వాన దేవుడు ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు. సోమవారం మధ్యాహ్నం కుండపోతగా మొదలైన వాన గంటపాటు ఏకధాటిగా కురిసింది. వానతో యాత్రికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. వరుసల్లో శ్రీవారి దర్శనానికి వేచి ఉన్న యాత్రికులు మరింత అసౌకర్యానికి లోనయ్యారు. రహదారులన్నీ జలమయమయ్యాయి. శ్రీవారి ఆలయం ఎదుట విశాలమైన ప్రాంతంలో దట్టంగా నీరు నిలిచింది. ఆలయం లోనూ నీటి మట్టం పెరిగింది. ఆలయ సిబ్బంది తోడివేత పనులు శీఘ్రంగా చేపట్టారు.

-న్యూస్‌టుడే, తిరుమల

నవ దంపతులైనా వాన కష్టాలు తప్పవులే



బాలుడ్ని తల్లిదండ్రులకు అప్పగించిన తితిదే సీవీఎస్‌వో రవికృష్ణ తదితరులు


గంటన్నర సమయంలో బాలుడి అప్పగింత

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో తప్పిపోయిన మూడేళ్ల బాలుడ్ని తల్లిదండ్రులకు తితిదే సీవీఎస్‌వో ఆకే రవికృష్ణ సోమవారం అప్పగించారు. చెన్నైకి చెందిన బాల, మీనాకుమారి దంపతుల కుమారుడు శ్రీరామ్ ప్రధాన కల్యాణకట్ట వద్ద ఉదయం 10.45 గంటలకు తప్పిపోయారు. వెంటనే తల్లిదండ్రులు యాత్రిసదన్-4లోని భద్రతా సిబ్బందికి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న సీవీఎస్‌వో సిబ్బందిని అప్రమత్తం చేశారు. సమాచార కేంద్రం ద్వారా ప్రకటన చేయించారు. భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. గంటన్నర వ్యవధిలోనే కల్యాణకట్ట ఎదుట విలపిస్తున్న బాలుడ్ని గుర్తించారు. కుమారుడ్ని అప్పగింతతో తల్లిదండ్రులు ఆనందపడి సీవీఎస్‌వోకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తుల క్యూలైన్లను సీవీఎస్‌వో పరిశీలించారు. యాత్రికులకు అన్నప్రసాద వితరణ చేస్తూ కనిపించారు.

శ్రీవారి ఆలయంలో నేడు గోకులాష్టమి ఆస్థానం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం గోకులాష్టమి ఆస్థానం జరగనుంది. రాత్రి 8 నుంచి 10 గంటల మధ్య బంగారు వాకిలి ఎదుట తితిదే ఈ ఆస్థానాన్ని నిర్వహించనుంది. గోగర్భంగా జలాశయం కింది భాగంలోని ఉద్యావనంలో వెలిసి ఉన్న కాళీయమర్ధనుడు అయిన శ్రీకృష్ణుడికి ఉదయం 11 గంటల నుంచి పంచాభిషేకాలు జరగనున్నాయి. అభిషేకానంతరం ఇదే ప్రాంగణంలో మధ్యాహ్నం 12 గంటలకు ఉట్లోత్సవాన్ని నిర్వహించనుంది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ ఉంటుంది. తిరుమలలో ఉట్లోత్సవాన్ని బుధవారం తితిదే అత్యంత వైభవంగా నిర్వహించనుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తిరువీధుల్లో జరిగే వేడుకకు ముమ్మర ఏర్పాట్లు చేసింది. ఉట్లోత్సవాన్ని తిలకించడానికి శ్రీమలయప్పస్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో స్వర్ణ తిరుచ్చిపై తిరువీధుల్లో ఊరేగుతూ తిలకిస్తారు. శ్రీవారికి మంగళవారం కల్యాణోత్సవం, ఊంజలసేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను తితిదే రద్దు చేసింది.





కనువిందుగా కృష్ణ పారిజాతం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల నాదనీరాజనం వేదికపై నిర్వహించిన కూచిపూడి నృత్య రూపకం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాదుకు చెందిన జి.పద్మజారెడ్డి బృందం సోమవారం సాయంత్రం గంటన్నర పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని కళాకారులు నిర్వహించారు. గాయకులు సంకీర్తనలను ఆలపిస్తుండగా కళాకారులు లయబద్ధంగా నాట్యం చేశారు. మృదంగం, ఘటం, వీణా, తంబురపై కళాకారులు వాయిద్య సహకారం అందించారు. భక్తులను అలరించిన కళాకారులను తితిదే సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేసింది. స్వామివారి దర్శనభాగ్యాన్ని కల్పించింది. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ కార్యక్రమాన్ని నిర్వహించింది.

క్రీడలతో ఆరోగ్యం

సీనియర్ టెన్నిస్ టోర్నీ ప్రారంభం

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: ఆరోగ్యంగా ఉండేందుకు టెన్నిస్ క్రీడా సాధన ఉపకరిస్తుందని టాస్క్‌ఫోర్సు ఐజీ కాంతారావు అన్నారు. తిరుపతి వేంకటేశ్వర ఆర్ట్సు కళాశాల క్రీడామైదానంలో సోమవారం అఖిల భారత సీనియర్ టెన్నిస్ టోర్నమెంటు(అయిస్టా), కోడూరి కృష్ణమోహన్ స్మారక, దవేజి టోర్నమెంటును వారం రోజుల పాటు తిరుపతిలో నిర్వహించనున్నారు. మణిపూర్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర నుంచి క్రీడాకారులు తిరుపతి టోర్నీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంటును తిరుపతి టెన్నిస్ అభివృద్ధి సంఘం, తిరుపతి టౌన్‌క్లబ్ వరుసగా మూడోసారి నిర్వహించడంపట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. తిరుపతి శ్రీనివాస క్రీడాసముదాయం టెన్నిస్ క్రీడామైదానాల్లో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర పోటీలను ప్రారంభించారు. 45, 55, 65 ఏళ్ల విభాగాల్లో సింగిల్స్, డబుల్స్, 75 ఏళ్ల పైబడిన విభాగంలో డబుల్స్ పోటీలకు 300 మంది క్రీడాకారులు వచ్చారు. 45 ఏళ్ల పైబడిన విభాగంలో అత్యధికంగా 130 ఎంట్రీలు రావడం విశేషం. టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు వాసుదేవరెడ్డి, డాక్టరు శ్రీరాములు మాట్లాడుతూ క్రీడాకారులకు వివిధ క్రీడామైదానాల్లో మూడు రోజుల పాటు అర్హత మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మెయిన్ డ్రా పోటీలు 16 నుంచి 20వ తేదీ వరకు జరపనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఉచిత భోజన, వసతి కల్పించామని, రవాణా సదుపాయాన్ని గాయిత్రి గ్లోబల్ స్కూలు డైరెక్టరు వై. గిరిధర్‌రెడ్డి సమకూర్చారన్నారు. కార్యక్రమంలో తిరుపతి టెన్నిస్ అభివృద్ధి సంఘం నాయకులు కోడూరి మెహర్‌శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, మధు, మురళి,



అఖిల భారత సీనియర్ టెన్నిస్ టోర్నీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులతో టాస్క్‌ఫోర్సు ఐజీ కాంతారావు

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్సు స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాస్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్యూవర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ **రాధారాస్ బిహారీజీ మందిరం, జుహులా, ముంబాయి,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ౦, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ౦, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC TTD: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్రనామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV: **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

Zee తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

maa: **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్) , 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO: ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, **మధ్యాహ్నం:** 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, **సాయంత్రం:** 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. వర్షా కాలంలో చేపల చెరువుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు
2. వేరుశనగను ఆశించే చీడపీడలు - నివారణ
3. కందిలో పోషకాల యాజమాన్యం, సస్యరక్షణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



ETV ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. వర్షాభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలు- ప్రణాళిక సిద్ధం చేసిన సర్కార్
2. లాభాలు తెచ్చిన దానిమ్మ- కరవులో ఉపశమనం పొందిన కడప రైతులు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

బొప్పాయి సాగులో మెలకువలు

తక్కువ ఖర్చుతో రెండేళ్ల పాటు దిగుబడి నిచ్చే ఈ పండ్ల తోటల సాగుకు ప్రస్తుతం అనుకూల సమయమని టి.నరసాపురం ఉద్యాన అధికారిణి ఎం.రత్నమాల వివరించారు.

★ ముందుగా బొప్పాయి గింజలను ఎంపిక చేసుకుని పాలిథిన్ సంచులలో పెంచుకోవాలి. చౌడు, రాతి, నీటి నిల్వలు ఉన్న భూములు సాగుకు పనికిరావు. ఇతర నేలల్లో ఎకరాకు వెయ్యి మొక్కలను రెండు మీటర్ల ఎడంతో నాటుకోవాలి. నాటడానికి 15 రోజుల ముందు 40 సెం.మీ. లోతు, వెడల్పు, పొడవు గల గుంతలను తీసుకోవాలి. తీసిన మట్టికి 20 కిలోల పశువుల ఎరువు, కిలో వేపపిండి, 20 గ్రాముల అజోస్పిరిల్లమ్, 20 గ్రాముల ఫాస్ఫోబ్యాక్టీరియాలను వేసి కలిపి గుంత నింపాలి. 40 నుంచి 60 రోజుల వయసున్న 15 సెం.మీ. పొడవున్న మొక్కలను సాయంత్రం పూట నాటుకోవాలి.



మేలైన రకాలు

పూసా జెయింట్: ఈ రకానికి చెందిన పండు ఆకర్షణీయంగా ఉండి, పెద్ద సైజులో దృఢంగా ఉంటుంది. గాలివానలకు తట్టుకుంటాయి. కూరలకు ఉపయోగపడతాయి.

రెడ్‌లేడీ: ఇది తైవాన్ రకం. పండ్లు ఆకర్షణీయంగా, పెద్దవిగా ఉండి నారింజ రంగు గుజ్జు కలిగి తియ్యగా ఉండటంతో పాటు నిల్వ ఉంటాయి. దూర ప్రాంత రవాణాకు అనుకూలం. తెగుళ్లను తట్టుకోలేదు.

సన్‌రైజ్ సోలో: నారింజ రంగు గుజ్జు కలిగి దిగుబడి బాగుంటుంది.

నీటి యాజమాన్యం: మొక్క దగ్గర నీరు నిల్వకుండా చూడాలి. బిందు సేద్యం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు. చిన్న మొక్కలకు రోజుకు రెండు లీటర్లు, పెద్ద మొక్కలకు కాలానుగుణంగా రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని అందించాలి.

ఆకుముడత తెగులు: ఇది వైరస్ వలన వస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు ముడుచుకుని, కాయలు సహజ ఆకారం కోల్పోయి వంకరగా కాస్తాయి. కాయలు పక్వానికి రావు. దీని నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలి.

పాలసేకరణ: ఔషధాలకు ఉపయోగించే బొప్పాయి పాలను తీసేందుకు 70 నుంచి 90 రోజుల వయసు గల కాయకు పొడవునా నాలుగు వైపులా మూడు మి.మీ. లోతు ఉండేలా పదులైన వెదురు పుల్లతో గాటు పెట్టాలి. ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల లోపు అలా చేయాలి. పాలను కొబ్బరి చిప్పలో లేదా అల్యూమినియం పాత్రలో సేకరించాలి. జులై, ఆగస్టు నెలలో పాల ఉత్పత్తి అధికంగా ఉంటుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం.

పుదీన సాగుకు సూచనలు

పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో నాలుగు రకాలు ఉన్నాయి.అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మన దేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్ మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారని, ఈ పంట సాగు వివరాలను వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ తెలిపారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగ ముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు: శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.

★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.

★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

–న్యూస్‌టుడే, హాలహర్వి



చిన్ని కృష్ణుడి వేషధారణలో చిన్నారి



విశేషాలంకరణలో స్వామి, అమ్మవార్లు



దర్శనానికి బారులుదీరిన భక్తులు

గోకుల కృష్ణా.. గోపాలకృష్ణ

+ ఇస్కాన్‌లో జన్మాష్టమి వేడుకలు ప్రారంభం
+ ఆకట్టుకున్న దేవతామూర్తుల ప్రదర్శన
+ అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తిరుపతి ఇస్కాన్ మందిరంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో వేకువజామున మంగళహారతితో ప్రారంభమైన దర్శనం రాత్రి వరకు సాగింది. శ్రీశ్రీ రాధాగోవింద అష్టసఖులకు పండ్లు, పుష్పాల విశేషాలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఇటీవల పాఠశాల స్థాయి విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు సాయంత్రం 7 గంటల నుంచి బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఆ తరువాత శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను అతిథులుచేత ఉపన్యాస కార్యక్రమం జరిగింది. చివరగా బెంగళూరుకు చెందిన బృందం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. బుధవారం వరకు జరిగే వేడుకలను తిలకించడానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇస్కాన్ మందిరం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి ఇస్కాన్ మార్గం భక్తులతో నిండిపోవడంతో ట్రాఫిక్‌ను మళ్లించారు.

ఇస్కాన్‌లో నేడు..

శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని మంగళవారం ఇస్కాన్ మందిరంలో విశేష పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. వేకువజామున 4.15 గంటలకు మహా మంగళ హారతి, నరసింహ ప్రార్థన, తులసీ ప్రార్థన అనంతరం భక్తులకు దర్శన హారతి ఉంటుంది. ఉదయం 8.30 గంటలకు శ్రీశ్రీ రాధాగోవింద అష్టసఖులకు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన రకాల పుష్పాలు, ఫలాలతో విశేష అలంకరణ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఉట్లోత్సవం, 6.30 గంటలకు వివిధ పోటీల్లో గెలుపొందిన కళాశాలల విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం, 8 గంటలకు ప్రముఖ అతిథులుచే ఉపన్యాసం, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మందిరం అధ్యక్షులు రేవంతి రమణ దాస్ నేతృత్వంలో 108 భవద్గీతల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. మైదానంలో రాత్రి 11.30 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రపంచంలోని అన్ని నదుల నుంచి తీసుకొచ్చిన పుణ్యతీర్థాలతో అభిషేకం జరగనుంది.





సాంస్కృతిక కార్యక్రమాల్లో బెంగళూరు కళాకారులు

అత్యుత్తమ సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు



అదనపు ఎస్పీ ఎం.వీ.ఎస్.స్వామి



డీఎస్పీ ఎ.శంకర్‌రెడ్డి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పోలీసుశాఖ దాని అనుబంధ విభాగాల్లో అత్యుత్తమ సేవలను అందించిన ఇద్దరు పోలీసు అధికారులకు కేంద్ర ప్రభుత్వ అత్యుత్తమ అవార్డు ఇండియన్ పోలీస్ మెడల్‌ను ప్రకటించారు. తిరుపతి అర్బన్ జిల్లా శాంతి భద్రతల అదనపు ఎస్పీగా పనిచేస్తున్న మిడుతూరు వెంకట సుబ్రమణ్యేశ్వర స్వామి, అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ ఆరుమళ్ల శంకర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం భారత స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని అత్యున్నత ఐపీఎమ్ మెడల్స్‌ను ప్రకటించారు.

క్రమశిక్షణకు మారుపేరు ఎంవీస్వామి..

పోలీసుశాఖలో ఎస్ఐ స్థాయి నుంచి అంచెలంచెలుగా కృషి, పట్టుదలతో అదనపు ఎస్పీ స్థాయికి ఎదిగిన మిడుతూరు సుబ్రమణ్యేశ్వర స్వామి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారు. అకుంఠిత దీక్ష.. పట్టుదలతో విధినిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరించే అధికారిగా పేరొందారు. ఆయన స్వస్థలం కడపజిల్లా, కాజీపేట మండలం, మిడుతూరు. 1985లో సివిల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 1986 నుంచి 1995 వరకు ప్రకాశం జిల్లాలో పనిచేశారు. అనిశా సీఐగా తిరుపతిలో 1995 నుంచి 2002 వరకు పనిచేశారు. తితిదే విజిలెన్స్‌లో 2002 నుంచి 2007 వరకు పనిచేశారు. దర్శి సీఐగా 2007 నుంచి 2009 వరకు.. గుంటూరు జిల్లా, పిడుగురాళ్లలో సీఐగా 2009 నుంచి 2010 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. తిరుపతి సీఐడీలో డీఎస్పీగా 2010 నుంచి 2011 వరకు, అనంతపురం, కదిరి డీఎస్పీగా 2011 నుంచి 2012వరకు, తిరుపతి క్రైమ్ డీఎస్పీగా 2012 నుంచి 2014వరకు బాధ్యతలు నిర్వర్తిస్తూ పదోన్నతిపై అదనపు ఎస్పీగా తిరుమలలో విధులు చేపట్టారు. 2014 నుంచి 2016వరకు అక్కడ పనిచేస్తూ ప్రస్తుతం తిరుపతి అర్బన్ జిల్లాలో శాంతి భద్రతల అదనపు ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తిరుమలతిరుపతిలో పలు బ్రహ్మోత్సవాలు సహా తెలుగుమహాసభలు, ఎన్నికలు, ఇస్కా తదితర కార్యక్రమాలు సహా ప్రముఖుల పర్యటనలో తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించారు. ఈ సందర్భంగా ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమ సేవలను గుర్తించి అత్యున్నత అవార్డుకు ఎంపికచేయడం.. అదీనూ శ్రీవారి పాదాల చెంత ఇంతటి ప్రశంస లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తామన్నారు.

అవినీతి అధికారుల్లో గుబులు.. డీఎస్పీ ఎ.శంకర్‌రెడ్డి

అవినీతి నిరోధకశాఖలో అత్యుత్తమ సేవలను అందించిన ఏసీబీ తిరుపతి డీఎస్పీ ఆరుమళ్ల శంకర్‌రెడ్డి స్వస్థలం గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, మొల్లంపూడి. 1989లో ఎస్ఐగా ఎంపికైన ఆయన.. సీఐగా, డీఎస్పీగా ప్రకాశం జిల్లాలో పనిచేశారు. 2014 డిసెంబర్‌లో తిరుపతి అవినీతి నిరోధకశాఖ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అవినీతికి పాల్పడుతున్న వారిపై 2017వరకు 56 కేసులను నమోదు చేశారు. అవినీతికి ఎక్కువ ఆస్కారం ఉన్న చెక్‌పోస్టులు, రిజిస్ట్రార్ కార్యలయాలు, ప్రభుత్వ హాస్టల్స్‌లో తనిఖీలు నిర్వహించి 40కేసులను నమోదు చేశారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 2001లో సేవాపతకం, 2007లో ఉత్తమసేవా పతకం, 2016లో మహోన్నత సేవా పతకం అందించింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇండియన్ పోలీస్ పతకంతో ఆయన సేవలను గుర్తించింది. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో డీఎస్పీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీగా సేవలు అందించడమే లక్ష్యం అన్నారు.

బెటాలియన్ కమాండెంట్‌కు రాష్ట్రపతి పురస్కారం

కలికిరి, న్యూస్‌టుడే : ఏపీఎస్‌పీ కడప జిల్లా సిద్ధవటం 11వ బెటాలియన్ కమాండెంట్ గగ్గుటూరి రాజకిషోర్‌బాబు రాష్ట్రపతి పురస్కారానికి ఎంపికయ్యారు. నేడు తిరుపతిలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా అందుకుంటారు. రాష్ట్రంలో ఇద్దరికి ఈ పురస్కారం రాగా... వారిలో 11వ బెటాలియన్ కమాండెంట్ రాజకిషోర్‌బాబు ఒకరు కావడం గమన్హారం. మూడు దశాబ్దాల సర్వీసులో ఆయన 43 నగదు అవార్డులు, 7 ఉత్తమ సేవా పతకాలు కైవశం చేసుకున్నారు.

వర్షం వచ్చినా.. వేడుకలు విజయవంతంగానే..

జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: తిరుపతిలో తొలిసారిగా జరుగుతున్న రాష్ట్రస్థాయి స్వతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి తారకరామ మైదానంలో ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షం వచ్చినా ముఖ్యమంత్రి, సీఎస్, డీజీపీ తదితర ప్రముఖులకు గొడుగులను సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షంలోనే కవాతు చేసేందుకు, ప్రదర్శనలు ఇచ్చేందుకు అంతా సిద్ధంగా ఉండాలని కోరారు. జెండా ఆవిష్కరణ, గౌరవ వందనం అనంతరం శకటాల ప్రదర్శన ఉంటుందని.. ఆపై అవార్డుల ప్రదానం, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. శకటాల ముందు జిల్లా సంస్కృతిని తెలిపేలా సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులతో చెక్కభజనలు, కోలాట ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటలకు మైదానంలో అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ గిరీషా, ఏజేసీ-2 చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ వ్యాపారంపై మహిళల్లో చైతన్యం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: ఆన్‌లైన్ వ్యాపారంపై గ్రామీణ ప్రాంత ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు జీ కామ్(గ్రామీణ్ ఈ-కామర్స్) విధానాన్ని జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న తెలిపారు. తిరుపతి తారకరామ స్టేడియం, శ్రీపద్మావతి అతిథిగృహంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కుప్పం పర్యటన సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు వారి ఆదాయాన్ని పెంచేందుకు ఆన్‌లైన్ వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని సూచించారన్నారు. ఆయన ఆదేశాల మేరకు స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలు జిల్లాలో 450 దుకాణాలను ప్రస్తుతం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వీరికి శిక్షణ ఇచ్చి ఆన్‌లైన్ ద్వారా ఆయా కంపెనీల నుంచి వారికి కావలసిన వస్తువులను తెప్పించి.. ఆర్డర్ ఇచ్చిన వారికి అందించే సౌకర్యాన్ని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ కంపెనీలతో నేరుగా సంబంధాలు కలిగి ఆన్‌లైన్ వ్యాపారం ద్వారా ఆదాయాన్ని గడించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ విధానం ద్వారా మహిళా సంఘాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రతిరైతు రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులను వినియోగించి వ్యవసాయ, ఉద్యాన పంటలు పండించేలా ప్రయోగాత్మకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

చిత్తూరులో ఉల్లి విక్రయం వాయిదా

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాకు ఉల్లి సరఫరా నిలిచిపోయింది. పెరిగిన ఉల్లి ధరల నియంత్రణలో భాగంగా.. ప్రభుత్వం రాయితీపై కిలో రూ.23లకే పంపిణీకి శ్రీకారం చుట్టింది. మార్కెటింగ్ శాఖ అధికారులు కర్నూలు జిల్లాలో ఉల్లి కొనుగోలు చేసి జిల్లాకు తీసుకువచ్చి ఇక్కడ ప్రజలకు అందజేయాలని నిర్ణయించారు. జిల్లాలోని ఒక్క తిరుపతి రైతుబజారుకు 12టన్నుల మేర ఉల్లిపాయలను సరఫరా చేశారు. ఈ మేరకు సోమవారం నుంచి అక్కడ పంపిణీ ప్రారంభమైంది. మంగళవారం నుంచి చిత్తూరు రైతు బజారులో ఉల్లి విక్రయాలు ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. కర్నూలు జిల్లాలో వర్షం కారణంగా ఉల్లి కొనుగోలుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అదికాస్తా పూర్తిగా నిలిచిపోయింది. ఈ కారణంగా ఉల్లి విక్రయాలు చేపట్ట లేదని చిత్తూరు రైతుబజారు ఎస్టేట్ అధికారి విశ్వేశ్వర్ తెలిపారు. మార్కెట్లో ఉల్లి ధరలు కూడా కాస్త తగ్గుముఖం పట్టాయన్నారు. కర్నూలు నుంచి ఉల్లి సరఫరా కాగానే రైతుబజారులో విక్రయాలు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా ‘నావిక్’ సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు ‘సమృద్ధి’ అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days 4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5 4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235 4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440 4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr. 4) Cannot be determined 5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320 4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980 4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540 4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50 4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4 4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali 4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008 4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100 4) Rs.8,600 5) None of these



54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali 4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310 4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177 4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301 4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120 4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734 4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీలో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్యవిధాన పరిషత కమిషనర్ దుర్గాప్రసాద్

24గంటలూ వైద్యసేవలు

వైద్యవిధాన పరిషత్ కమిషనర్ దుర్గాప్రసాద్

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన చంద్రగిరిలోని ప్రాంతీయ ఆసుపత్రికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఆసుపత్రిలో ఇకపై 24 గంటల పాటు నిర్విరామంగా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వైద్యవిధాన పరిషత్ కమిషనర్ దుర్గాప్రసాద్ అన్నారు. చంద్రగిరిలోని ప్రాంతీయ ఆసుపత్రి సందర్శనకు తొలుత ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ హాజర వుతారని సమాచారం వచ్చింది. దీంతో ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఆసుపత్రికి సంబంధించిన దస్త్రాలు, రోజువారి రోగుల హాజరు పట్టిక సిద్ధం చేశారు. అయితే ఆరోగ్యశాఖ మంత్రి శ్రీనివాసులు సమయాభావం వలన రాలేకపోయారని ఏపీవీవీపీ కమిషనర్ దుర్గాప్రసాద్ అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గౌస్‌బాషా ముఖ్యమంత్రితోబాటు, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి పలు పర్యాయాలు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి విషయమై విన్నవించారు. ఆసుపత్రికి జీవో తీసుకువచ్చి వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించాలని కోరారన్నారు. ఈ విషయమై స్పందించిన మంత్రి కామినేని శ్రీనివాసులు చంద్రగిరి ప్రాంతీయ ఆసుపత్రిపై దృష్టిపెట్టారన్నారు. ఈ నెల 24 నుంచి ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులతోబాటు పదిమంది స్టాఫ్‌నర్సులను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రోగులకు కావాల్సిన మందులు, వైద్యసేవలు 24 గంటలపాటు అందుబాటులో ఉంచుతామన్నారు. అంత కుముందు ఆయన ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారి రోగుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు ఆసుపత్రికి పూర్తిస్థాయిలో జీవో మంజూరుచేయాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గౌస్‌బాషా, కార్యదర్శి గంగపల్లి భాస్కర్, కమిటీ సభ్యులు ధనంజయరెడ్డి, అమ్ములు, అశోక్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ సరళమ్మ, ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు సూపరింటెండెంట్ డాక్టర్ శారద, వైద్యులు అనిల్‌కుమార్, శ్రీలక్ష్మి, విష్ణుశివప్రసాద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆదుకోవాలని ఏర్పేడు బాధితుల వినతి



ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన ఏర్పేడు బాధితుడు

రేణిగుంట, న్యూస్‌టుడే: ఏర్పేడు పోలీసుస్టేషన్ వద్ద ఏప్రిల్ 21న జరిగిన ఘటనలో 16 మంది మృతిచెందారు. పలువురు క్షతగాత్రులయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని సోమవారం ఇక్కడ విమానాశ్రయం వద్ద పలువురు క్షతగాత్రులు కలిసి వినతి పత్రం అందజేశారు. మునగల పాళెం గ్రామానికి చెందిన తాము ప్రమాదంలో వికలాంగులు అయ్యామని, ప్రభుత్వం నుంచి రావాల్సిన సాయాన్ని తమకు అధికారులు కల్పించలేదని వారు వాపోయారు. న్యాయం చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరగా ఆయన స్పందించారు. అధికారులకు సమస్య పరిష్కరించే విధంగా చూడాలని సీఎం సూచించారు.



విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ సంయుక్త కార్యదర్శి సురేంద్రకుమార్ జైన్‌కు వీడ్కోలు పలుకుతున్న ఆలయ అధికారులు, భాజపా నేతలు

పడగొట్టిన ఆలయాలను పునర్నిర్మించాలి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కృష్ణానది పుష్కరాలు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలగించిన అన్నీ ఆలయాలను తిరిగి పునర్నిర్మించాలంటూ విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ సంయుక్త కార్యదర్శి సురేంద్రకుమార్ జైన్ డిమాండ్ చేశారు. ముక్కంటి దర్శనార్థం ఆయన సోమవారం ఇక్కడకు వచ్చారు. ఇక్కడి ఆలయంలోని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం ఆయన మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా తొలగించిన ఆలయాల నిర్మాణ పనులను ప్రభుత్వం ప్రారంభించాలని, పుష్కరాలు వెళ్లాక ఇప్పటి వరకు వాటి గురించి పట్టించుకోకపోవడం శోచనీయమని తెలిపారు. మతమార్పిడులను

జగన్ వ్యాఖ్యలు కోర్టు తేలుస్తుంది

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో తమ పార్టీ నాయకుడు జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రిపై వ్యాఖ్యలు ఎందుకు చేశారు? ఏ ఉద్దేశంతో చేశారనే విషయాన్ని న్యాయస్థానం తేలుస్తుందని తిరుపతి ఎంపీ వరప్రసాద్‌రావు అన్నారు. తిరుపతిలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎంగా పదవిలో కూర్చోవడానికి రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులకు హామీలు ఇచ్చారని, మూడేళ్లు పూర్తయినా అమలు చేయనందుకే ఎరితీసినా తప్పులేదు, కాల్చిచంపినా పర్వాలేదని తమ నాయకుడు వ్యాఖ్యానించి ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు న్యాయమైనవా, అన్యాయమా అనే విషయం తనకు అనవసరమని, ఈ విషయాన్ని న్యాయస్థానం చూసుకుంటుందన్నారు. 40 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న సీఎం రూ.5వేలు ఉంటే తానుకూడా



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వరప్రసాద్‌రావు

ఓట్లు కొంటానని అనడం, తనకు ఓట్లేయనివారు తాను వేసిన రోడ్లపైన నడవొద్దని చెప్పడం, నన్ను ఆదరించని వారు నేను ఇచ్చే పింఛన్లు తీసుకోవద్దని చెప్పడం సముచితంగా లేదన్నారు. జరిగిపోయిన అంశాలను మదిలో పెట్టుకుని సీఎం లాంటి వ్యక్తి పంతాలకు పోవడం మంచిదికాని, అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు పేదలకు 40 ఏళ్ల క్రితం ఇచ్చిన డీకేటీ భూములను తీసుకోవడం అన్యాయమన్నారు. పరిశ్రమల స్థాపనకు తాను వ్యతిరేకం కాదని.. పరిశ్రమలకు సరిపోయేంత స్థలాన్నే తీసుకుంటే మంచిదని హితవు పలికారు. తిరుపతి ఎయిర్‌పోర్టును తాను అంతర్జాతీయ సంస్థగా భావించడంలేదని, ఇందుకు ఇక్కడ నుంచి ఒక్క విమానం కూడా విదేశాలకు వెళ్లకపోవడమే కారణమన్నారు. సీఎం సత్వరమే స్పందించి తిరుపతి ఎయిర్‌పోర్టు నుంచి అంతర్జాతీయ సర్వీసులను నడిపేలా చర్యలు చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో 7 క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. ప్రజలు ఎప్పుడైనా సమస్యలను తనతో నేరుగా చెప్పవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో వైకాపా మైనారిటీ విభాగం నాయకుడు ఖాదరీ తదితరులు పాల్గొన్నారు.

మాకు బాధ్యత ఉంది..

మానవత్వంతో స్పందించిన ఆటోచోదకులు

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ములకలచెరువు, న్యూస్‌టుడే : మండలంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించిన సంఘటనపై ఆటోచోదకులు మానవత్వంతో స్పందించారు. జరిగిన ప్రమాదాలతో తమకు సంబంధం లేకపోయినా మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందించి ఆదుకున్నారు. జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మాకు బాధ్యత ఉందన్న ఆటోయూనియన్ సభ్యులు... వారందరూ రూ.66 వేలు సేకరించారు. సీఐ రుషికేశవ, ఎస్సై ఈశ్వరయ్య మరో రూ.4 వేలు జత చేసి మొత్తం రూ.70 వేలు సాయం అందించారు. సోమవారం ఆటో యూనియన్ సభ్యులు, పోలీసులు బత్తినవారిపల్లెకు వెళ్లారు. ప్రమాదంలో చనిపోయిన రైతు మల్లప్ప భార్య సుజాత, కుమార్తెలు స్వాతి, తులసిలను పరామర్శించారు. తమవంతుగా రూ.40 వేలు ఆర్థికసాయం అందించారు. పోలీసుస్టేషన్‌లో గౌతమి తల్లిదండ్రులు చంద్ర, వెంకటలక్ష్మికు రూ.20 వేలు అందజేశారు. 8వ తరగతి చదువుతున్న చిన్నకుమార్తె లావణ్య చదువు కోసం ఈ మొత్తం ఉపయోగించాలని కోరుతూ బ్యాంకులో డిపాజిట్ చేయాల్సిందిగా సీఐ రుషికేశవ వారికి సూచించారు. ప్రమాదంలో గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతున్న ఇంటర్ విద్యార్థులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌లకు రూ.10 వేలు అందించారు.



మృతుడు మల్లప్ప కుమార్తెలకు ఆర్థికసాయం అందజేస్తున్న సీఐ రుషికేశవ, ఆటోచోదకులు

ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలను మానవత్వంతో ఆదుకుని ఆర్థికసాయం అందించిన ఆటోచోదకులు, పోలీసులను ప్రజలు అభినందించారు. మృతుల కుటుంబాలకు చంద్రన్నబీమా పథకం కింద త్వరగా సాయం అందేలా చూస్తామని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై శివయ్య, ప్రధాన రక్షకభటుడు మురళి, ట్రాఫిక్ పోలీసులు శంకరయ్య, రమేష్, ఆటో యూనియన్ నాయకులు ఖాదర్, బాబు, మస్తాన్, శ్రీనివాసులు, నాగార్జున, మౌళాలి, గౌస్ పాల్గొన్నారు.

కుటుంబకలహాలతో తమిళనాడు వాసి ఆత్మహత్య



మారి (పాతచిత్రం)

సత్యవేడు (వరదయ్యపాళెం) న్యూస్‌టుడే: కుటుంబకలహాలతో తమిళనాడుకు చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన విషయం వెలుగుచూసింది. ఎస్సై మల్లేష్‌యాదవ్ కథనం ప్రకారం... తమిళనాడులోని పాలవాకానికి చెందిన గిరిజన యువకుడు మారి(40) కుటుంబపోషణ నిమిత్తం సత్యవేడు మండలం దాసుకుప్పంలోని ఓ రైతుకు చెందిన పొలాల్లో కూలీగా పనిచేస్తున్నాడు. అతని భార్య, పిల్లలు పాలవాకంలోనే ఉంటున్నారు. కొన్నాళ్ల కిందట పాలవాకానికి చెందిన మీనా అనే యువతిని రెండో పెళ్లిచేసుకుని దాసుకుప్పంలోనే కాపురం ఉంటున్నారు. వీరికి ఓ పాప ఉంది. రెండో వివాహం చేసుకున్న మీనాతో తరచూ గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో ఆదివారం ఆమె తన భర్తతో గొడవ పడి, పాలవాకంలోని పుట్టింటికి వెళ్లింది. సోమవారం ఆమె ఇక్కడకు వచ్చి చూడగా ఇంటిలో మారి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుండటాన్ని గుర్తించింది. మృతదేహాన్ని పాలవాకానకు తీసుకువెళ్లి అక్కడ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనాస్థలం సత్యవేడు పోలీస్‌స్టేషన్ పరిధికావడంతో అక్కడే ఫిర్యాదు చేయాలని అక్కడి పోలీసుల సూచన మేరకు ఇక్కడ ఫిర్యాదుచేశారు. కేసు నమోదుచేసి, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై మల్లేష్‌యాదవ్ తెలిపారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనాథరెడ్డి



రోగులకు మందులు అందిస్తున్న జిల్లా ఎఎస్పీ రాధిక. చిత్రంలో డీఎస్పీ శంకర్

సేవా కార్యక్రమాలు ప్రోత్సహించాలి

పుంగనూరు, న్యూస్‌టుడే : సమాజంలో పేదలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ సేవాకార్యక్రమాలను ప్రోత్సహించాలని జిల్లా ఏఎస్పీ రాధిక కోరారు. సోమవారం స్థానిక రామకృష్ణారెడ్డి ప్రజాభవనంలో చిత్తూరు మాజీ ఎంపీ, పుంగనూరు మాజీ ఎమ్మెల్యే దివంగత రామకృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఎంపీ రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం చేపట్టిన ఈ వైద్యశిబిరం ద్వారా వేలాదిమంది వైద్యసేవలు పొందే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. రోగులకు వైద్యసేవలతో పాటు ఉచితంగా మందులు, భోజనవసతి కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రాధికను శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి సన్మానించారు. ఈ శిబిరాన్ని నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ఎన్.శ్రీనాథరెడ్డి ప్రారంభించారు. కుప్పం పీఈఎస్ ఆసుపత్రికి చెందిన వైద్యులు మనోహర్, ప్రణీత్, జగదీష్‌ప్రసాద్, సింధూజ, తేజస్విని, వేదస్మృతి వైద్యసేవలు అందించారు. ఏఎస్పీ శిబిరాన్ని సందర్శించి రోగులకు మందులు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శంకర్, తహసీల్దారు మునిరాజు, సీఐ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ రత్నమ్మ, రామ్ ప్రజ్వలరెడ్డి, ఉజ్జ్వల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణలో యువకుడు మృతి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మద్యం తాగుతూ పడిన ఘర్షణలో బంగారుపాళ్యం మండలంలోని గుండ్లకట్టమంచి గ్రామానికి చెందిన యువకుడు మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పలమనేరు సీఐ సురేంద్రరెడ్డి కథనం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. గుండ్లకట్టమంచి గ్రామానికి చెందిన కృష్ణయ్య కుమారుడు వరప్రసాద్ (23) కొరివివారిపల్లె గ్రామానికి చెందిన ప్రభాకర్, మణి, రమేష్ సోమవారం మండలంలోని కేజీ సత్రం సమీపంలోని మద్యం దుకాణంలో తాగారు. ఈ క్రమంలో వరప్రసాద్ మరో సీసా మద్యం తీసి ఇవ్వాలని వారిని అడిగాడు. వారు దీనికి దీనికి నిరాకరించారు. దీంతో వరప్రసాద్ వారిని దూషించాడు. ఈ క్రమంలో వారు దాడి చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రక్తగాయాలతో పడి ఉన్న వరప్రసాద్‌ను స్థానికులు గుర్తించారు. 108వాహనంలో చిత్తూరుకు తరలించారు.

అర్ధరాత్రి ఇంట్లో చోరీ

రూ.4 లక్షల నగదు, 14 సవర్ల బంగారం అపహరణ



బీరువా పగలగొట్టడంతో చిందరవందరగా పడిఉన్న వస్తువులు

గొడుగుమాను పల్లె(పెనుమూరు), న్యూస్‌టుడే: మండలంలోని పులికల్లు పంచాయతీ గొడుగుమానుపల్లెలో మల్లికార్జున శెట్టి ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు.. మల్లికార్జునశెట్టి కుమారుడికి వచ్చేనెల ఏడవ తేదీన వివాహం నిశ్చయించారు. ఇంటిలో మరమ్మతు పనులు చేపడుతున్నారు. వివాహానికి తెచ్చిన నగదు, నగలను ఇంటిలో ఉంచారు. పనులు చేపట్టడంతో తలుపులు తీసి ఉంచారు. అయితే దుండగులు రాత్రి సమయంలో ఇంటిలోకి చొరబడి చెక్క బీరువాలో భద్రపరచిన రూ.4 లక్షల నగదు, 14 సవర్ల బంగారు నగలను అపహరించుకు పోయారు. దుండగులను పారిపోయే సమయంలో బాధితులు గుర్తించి కేకలు వేశారు. దొంగలు ద్విచక్రవాహనాల్లో పారిపోయారని బాధితులు తెలిపారు. గ్రామస్థులు వెంబడించినా ఫలితం లేక పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమయంలో తాము ఇద్దరిని గుర్తించినట్టు తెలిపారు.